

నగరంలో బైబిల్‌తో చిన్నారి



సిరికొండలోని చర్చిలో ప్రార్థనలు చేస్తున్న క్రైస్తవులు



బర్దిపూర్ చర్చిలో..

క్రీస్తు మార్గం అనుసరణీయం

సిరికొండ/నిజామాబాద్‌రూరల్/నిజామాబాద్ సిటీ: క్రీస్తు చూపిన మార్గం అనుసరణీయమని, ఆయన బోధనల ద్వారా సమాజంలో శాంతి సామరస్యం ఏర్పడుతుందని పాస్టర్లు పేర్కొన్నారు. నిజామాబాద్ అర్బన్, రూరల్ నియోజకవర్గాల్లో సోమవారం క్రిస్మస్ పండుగను క్రైస్తవులు ఘనంగా జరుపుకున్నారు.

ఈ సందర్భంగా చర్చిల్లో క్రిస్టియన్లు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. కేక్ కట్ చేసి ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. పాస్టర్లు శాంతి సందేశాలు వినిపించారు. ప్రేమ, దయ, శాంతి మార్గాలను చూపిన క్రీస్తు బోధనలు మానవాళికి ఆచరణీయమని పేర్కొన్నారు. గీతాలాపనలు, బైబిల్ పారాయణాలు చేపట్టారు. అలాగే పలు చర్చిల్లో సాంస్కృతిక కార్యక్రమాలు, అన్నదానాలు నిర్వహించారు. వేడుకల్లో పలు పార్టీల నాయకులు



నగరంలోని నిర్మల హృదయ చర్చిలో దైవ సందేశం వినిపిస్తున్న పాస్టర్

పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు. క్రిస్మస్ కానుకలను పలు గ్రామాల్లో పంపిణీ చేశారు. నగరంలోని సీఎస్ఐ చర్చిలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ పాల్గొని, క్రైస్తవులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. బీజేపీ అన్ని వర్గాలను, మతాలను సమానంగా చూస్తుందన్నారు. అనంతరం ఎమ్మెల్యే, కాంగ్రెస్ నాయకురాలు ఆకుల లలిత చర్చిలో కేక్ కట్ చేశారు. వీరిని పాస్టరేట్ కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. కార్పొరేటర్ న్యాలం రాజు, పాస్టరేట్ కమిటీ సభ్యులు సహాయక గురువులు రెవరెండ్ ఎస్ ప్రకాశ్, రెవరెండ్ స్టాల్లీ, డయసీస్ రిజిస్టార్ వీఎస్ నవీన్ శైలేందర్, సుధీర్ ప్రకాష్‌రావు, జయప్రసాద్, ప్రసన్నకుమార్ బాజ్జీ, జేమ్స్ న్యూటన్, పాల్ విలియమ్స్, సంజీవ్ జార్జ్, జయనంద్ ప్రీస్‌లీ, మహిళ కమిటీ సభ్యులు, మహిళలు, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు నాగోళ్ల లక్ష్మీనారాయణ, జేమ్స్, జోసేఫ్, డేవిడ్ తదితరులు పాల్గొన్నారు.




ధర్మారం చర్చిలో ఏర్పాటు చేసిన ప్రత్యేక అలంకరణ



ప్రార్థనలు చేస్తున్న పాస్టర్



బర్దిపూర్‌లో క్రిస్మస్ వేడుకలకు హాజరైన క్రైస్తవులు





నగరంలోని పలు చర్చిల్లో బైబిల్ చదువుతున్న మహిళలు





నగరంలో బైబిల్‌ను చేతపట్టుకొని సీఎస్ఐ చర్చికి వస్తున్న క్రైస్తవులు

క్లుప్తంగా

బండి సంజయ్‌కి భగవద్గీత అందజేత



సుభాష్‌నగర్: కరీంనగర్ ఎంపీ, బీజేపీ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు బండి సంజయ్‌కి సోమవారం కరీంనగర్‌లో మంచాల శంకరయ్య చారిటబుల్ ట్రస్టు చైర్మన్ మంచాల జ్ఞానేందర్ కలిసి 5000వ భగవద్గీతను అందజేశారు. ఈసందర్భంగా మంచాల జ్ఞానేందర్‌ను బండి సంజయ్ అభినందించారు. ప్రతి హిందువు ఇంటికి భగవద్గీతను అందజేయడమే లక్ష్యంగా ఇప్పటి వరకు 5వేల భగవద్గీతను పంపిణీ చేశానని, మునుముందు మరిన్ని పంపిణీ చేస్తానని జ్ఞానేందర్ తెలిపారు.

మాజీ మంత్రిని కలిసిన నాయకులు



సిరికొండ: మాజీ మంత్రి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శనిగరం సంతోష్‌రెడ్డిని మండల కాంగ్రెస్ నాయకులు సోమవారం హైదరాబాద్‌లో కలిశారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని, యోగక్షేమాలను వారు అడిగి తెలుసుకున్నారు. నాయకులు బాకారం రవి, గొల్ల ఎర్రన్న, చందర్‌నాయక్, సంతోష్‌నాయక్, కిసాన్ ఖేత్ మండలాధ్యక్షుడు గాదారి నర్సారెడ్డి ఉన్నారు.

లొంకలో ప్రత్యేక పూజలు



సిరికొండ: మండలంలోని లొంక రామాలయంలో సోమవారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నసత్రం ఏర్పాటు చేశారు. కాంగ్రెస్ నాయకుడు దిగంబర్ లొంక వరకు పాదయాత్రగా వెళ్లి స్వామివారిని దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు. నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యేగా భూపతిరెడ్డి గెలిస్తే మండల కేంద్రం నుంచి లొంక పుణ్యక్షేత్రం వరకు పాదయాత్ర చేస్తానని మొక్కుకున్నట్లు ఆయన తెలిపారు. ఆలయ కమిటీ సభ్యులు భూపతిరాజు, సంతోష్, గంగాధర్, సురేష్, లక్ష్మీనారాయణ, మహేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి భూమిపూజ



ధర్పల్లి: మండలంలోని రేకులపల్లి గ్రామంలో పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి నూతన ఆలయ నిర్మాణానికి సోమవారం విశ్వబ్రాహ్మణ సంఘ సభ్యులు భూమిపూజ నిర్వహించారు. ఆలయ నిర్మాణానికి ప్రతి ఒక్కరు తమ వంతు సహకారం అందించాలని సంఘ సభ్యులు కోరారు. ఆలయ కమిటీ చైర్మన్ ముప్పారం నవీన్, వైస్ చైర్మన్ శ్రీనివాస్ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

ద్విపదగీత పుస్తకావిష్కరణ



నిజామాబాద్ సిటీ: నగరంలోని లలితాశ్రమాలయంలో సోమవారం యశస్వినీ సాహితీ సమితి ఆధ్వర్యంలో డాక్టర్ ఓంప్రకాశ్ బోచ్కర్ అధ్యక్షతన డాక్టర్ తంగుడిగె ఫణీంద్ర రచించిన మూడు పద్య పుస్తకాలు, కీర్తిశేషులు తంగుడిగె శ్రీధర్ రావు రాసిన ద్విపదగీత పుస్తక ఆవిష్కరణ సభ నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యతిథిగా డా నటేశ్వరశర్మ పాల్గొని మాట్లాడారు. తెలుగుసాహిత్యాన్ని సుసంపన్నం చేసిన పద్యం నిత్యం వర్ధిల్లాలని అన్నారు. శాస్త్ర పాండిత్యం ఉన్నవారే అసలైన కవిత్వాన్ని రాయగలుగుతారు, అలాంటి వారే కవులుగా నిలబడుతారన్నారు. ఆ వరుసలోనే డా. ఫణీంద్ర గణితశాస్త్ర ఆచార్యులుగా రాణిస్తూనే పద్య కావ్యాలు రాయడం గొప్ప విషయమన్నారు. కవి తల్లి తంగుడిగె గంగాదేవిను, కవి దంపతులను సన్మానించారు. కొరిడె విశ్వనాథ శర్మ, తల్లావజ్ఝల మహేశ్ బాబు, చిత్కళ శ్రీనివాస శర్మ, కాసర్ల నరేశ్‌రావు, యస్ సాయిప్రసాద్, తంగుడిగె శ్రీనివాసరావు, సరస్వతీరామశర్మ, చింతల శ్రీనివాస్, ఇప్పకాయల సుదర్శన్, కాసర్ల కరుణాకర్, పబ్బ మురళి, కందకుర్తి ఆనంద్, మేడిచర్ల అరవింద్ రావు, సూరం ఆనంద్, సంధ్యారాణి, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

మంచినీటి పైప్‌లైన్ లీకేజీ





పైప్‌లైన్ లీకేజీతో రహదారిపై వృథాగా పోతున్న నీరు

- ఖిల్లారోడ్డులో మూడు రోజులుగా వృథాగా పోతున్న నీరు
- పట్టించుకోని అధికారులు

నిజామాబాద్‌నాగారం: నగరంలోని ఖిల్లా రోడ్డులో మంచినీటి పైపులైన్‌కు లీకేజీ ఏర్పడింది. మూడు రోజులుగా మంచినీరు రోడ్డుమీదనే వృథాగా పోతుంది. దీంతో 28వ డివిజన్, 51వ డివిజన్‌లోని పలు ప్రాంతాలకు నీటి సరఫరా కావడం లేదు. మంచినీరు రాక స్థానిక ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. మున్సిపల్ ఇంజనీరింగ్ సెక్షన్ అధికారులు ఈవైపు నుంచే రాకపోకలు సాగిస్తున్నా, కనీసం సమస్యను పట్టించుకోవడం లేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పైప్‌లైన్ లీకేజీలను అరికట్టి, ప్రజలకు సరిపడ నీటిని సరఫరా చేయాలని స్థానికులు కోరుతున్నారు.

ఫిర్యాదుతోనే పనులు ప్రారంభం..



పైపులైన్ లీకేజీతో పెద్దఎత్తున నీరు వృథాగా పోతుంది. ఈ విషయమై మున్సిపల్ కమిషనర్‌కు వాట్సాప్ ద్వారా ఫిర్యాదు చేయడంతో ఆరు గంటల్లోనే పనులు ప్రారంభమయ్యాయి. అధికారులు వెంటనే మరమ్మతులు పూర్తి చేయాలి.

–సయ్యద్ ఖైసర్, కాంగ్రెస్ నాయకుడు, నిజామాబాద్

31న బయోసైన్స్ ఫోరం సమావేశం



నిజామాబాద్ అర్బన్: బయో సైన్స్ ఫోరం సాధారణ సమావేశాన్ని ఈ నెల 31న నిర్వహించనున్నట్లు జిల్లా సైన్స్ అధికారి గంగా కిషన్ తెలిపారు. సోమవారం నగరంలోని కోటగల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో తెలంగాణ బయో సైన్స్ ఫోరం జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 31న జరిగే సమావేశానికి రాష్ట్ర కమిటీ బాధ్యతలు ఎంబీ చారి హాజరవుతారని తెలిపారు. అనంతరం నూతన కమిటీ ఎన్నికలు జరుగుతాయన్నారు. పదో తరగతి జీవశాస్త్ర పరీక్షను నిర్వహించే విషయంలో మార్కులను వేరుగా చూపించే విషయంలో జిల్లాల కమిటీల నుంచి ప్రతిపాదనలను పంపాల్సి ఉందన్నారు. సమావేశంలో ఎన్జీసీకి సంబంధించిన బట్ట సంచులను విడుదల చేశారు సమావేశంలో పాఠశాల హెచ్ఎం వాసుదేవరావు, సాయిబాబా, రమేశ్‌చారి పాల్గొన్నారు.

అయోధ్య అక్షింతల శోభాయాత్ర

నిజామాబాద్‌రూరల్: డిచ్‌పల్లి మండం కేంద్రంలో సోమవారం రాత్రి అయోధ్య అక్షింతల శోభాయత్ర నిర్వహించారు. అయోధ్య అక్షింతలు డిచ్‌పల్లికి వచ్చిన నేపథ్యంలో డిచ్‌పల్లి రైల్వేస్టేషన్ నుంచి శ్రీ కాశీ విశ్వేశ్వరాలయం వరకు ర్యాలీగా వెళ్లారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

అంతకు ముందు మహిళలు మంగళహారతులతో అయోధ్య అక్షింతలకు పెద్ద ఎత్తున స్వాగతం పలికారు. బీజేపీ రూరల్ ఇన్‌చార్జి దినేష్ కులచారి, బీజేపీ నాయకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



శోభాయాత్రలో పాల్గొన్న నాయకులు

నేడు ఎమ్మెల్యే పర్యటన

ధర్పల్లి: మండలంలో మంగళవారం రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి పర్యటిస్తారని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఆర్మూర్ బాలరాజ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 11 గంటలకు రామడుగు ప్రాజెక్టును సందర్శించి, యాసంగి పంటలకు ప్రాజెక్టు నుంచి నీటిని విడుదల చేస్తారని పేర్కొన్నారు.

కూరగాయల ధరలు (రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	16	26	గాజరుగడ్డ	40	60
బెండకాయ	60	90	పచ్చిమిర్చి	50	75
బీరకాయ	60	90	దోసకాయ	20	40
దొండకాయ	45	75	ఆలుగడ్డ	16	35
బీర్నిసుకాయ	50	80	గోబిగడ్డ	15	30
కాకరకాయ	30	50	గోబిపువ్వు	40	60
వంకాయ	20	40	బీట్‌రూట్	30	60
పాలకూర	40	60	కరివేపాకు	60	80
మెంతికూర	70	100	చామగడ్డ	40	60
కొత్తిమీర	30	50	గోరుచిక్కుడు	50	70
పుదీనా	50	80	చిక్కుడుకాయ	50	70
క్యాప్సికం	50	80			

– సుభాష్‌నగర్

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	63,250	వెండి (కిలో)	77,800
22 క్యారెట్స్	58,320		

– నిజామాబాద్ బిజినెస్

మాంసం ధరలు

చికెన్ ధరలు (కిలోకు)		డ్రెస్డ్	160
		లైవ్	120
స్కిన్‌లెస్	200	మటన్	750

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-2	డంకీ(హిందీ) 9.30, 4.15, 10.30; హాయ్ నాన్న(తెలుగు) 7.25
స్క్రీన్-3	సలార్(తెలుగు) 9.25, 12.45, 4.05, 7.25, 10.45

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	సలార్(తెలుగు) 8.00, 11.35, 3.10, 6.45, 10.20
స్క్రీన్-2	సలార్(తెలుగు) 8.30, 12.05, 3.40, 7.15, 10.50
స్క్రీన్-3	సలార్(తెలుగు) 6.40, 11.00; ఆక్వామెన్2(ఇంగ్లీష్-3డీ)-10.15,8.15; హాయ్ నాన్న(తెలుగు)-1.00; యానిమల్(తెలుగు)-4.15
స్క్రీన్-4	డంకీ(హిందీ) 9.20, 12.40, 4.00, 7.20, 10.40
దేవి	సలార్(తెలుగు)
నటరాజ్	యానిమల్(హిందీ)
లలితామహల్	సలార్(తెలుగు)
విజయ్	సలార్(తెలుగు)

భావితరాలకు స్ఫూర్తి వాజ్‌పేయి

మోపాల్/సిరికొండ/ధర్పల్లి: నిరుపేదల అభ్యున్నతి కోసం దివంగత మాజీ ప్రధాని వాజ్‌పేయి నిరంతరం కృషి చేశారని, భావితరాలకు ఆయన స్ఫూర్తిగా నిలిచారని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు దినేష్‌కులచారి పేర్కొన్నారు. నగర శివారులోని బోర్గం(పి)లో సోమవారం బీజేపీ నాయకులు వాజ్‌పేయి జయంతి ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా పార్టీ నాయకులు వాజ్‌పేయి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాలుర్పించారు. అలాగే ధర్పల్లి మండలకేంద్రంలోని శివాలయంలో దినేష్ కులచారి ప్రత్యేక పూజలు నిర్వహించి, అన్నదానం చేశారు. సిరికొండ మండల కేంద్రంలోని ప్రభుత్వాస్పత్రిలో బీజేపీ నాయకులు రోగులకు పండ్లు పంపిణీ చేశారు. నాయకులు నందగిరి రాజశేఖర్‌రెడ్డి, యాదల నరేష్, రచ్చ ఆనంద్, దండు శ్రీకాంత్, తోపారం భాస్కర్, గంగాధర్, నర్స య్య, బంటు శ్రీను, లోలం గంగారెడ్డి, రాజన్న, కర్క గంగారెడ్డి, మహిపాల్, రాజేశ్వర్, బాబురావు, రాజేందర్, వాల్గోట్ సతీష్, మాలావత్ గోవింద్, సంజీవ్‌రెడ్డి, కళ్యాణ్, బద్రి తదితరులు పాల్గొన్నారు.



బోర్గాం(పి)లో వాజ్‌పేయి చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న బీజేపీ నాయకులు





ధర్పల్లిలోని శివాలయంలో పూజలు నిర్వహిస్తున్న నేతలు.. సిరికొండలో రోగులకు పండ్ల పంపిణీ

గోమాతకు అంత్యక్రియలు



నిజామాబాద్‌నాగారం: నగరంలో సోమవారం మృతిచెందిన గోమాతకు విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో శాస్త్రోక్తంగా అంత్యక్రియలు నిర్వహించారు. అనంతరం వీహెచ్‌పీ అర్బన్ ప్రభారి ధాత్రికా రమేష్ మాట్లాడారు. గిరిరాజ్ కాలేజీ వెనకాలగల బైపాస్ రోడ్డు పక్కన గుర్తుతెలియని దుండగులు ఒక గోమాతని చంపి, పడేశారన పడేశారన్నారు. స్థానికులు విశ్వహిందూ పరిషత్ వారికి సమాచారం అందించడంతో అక్కడికి వెళ్లి గోమాతకు అంత్యక్రియలు చేశామన్నారు. గోమాత మృతి ఘటనపై పోలీసులు కఠినంగా వ్యవహరించి, నిందితులపై చర్యలు తీసుకోవాలన్నారు. దుబ్బా కార్పొరేటర్ పంచారెడ్డి శ్రీధర్, బినయ్, సాకేత్, సాయి, గోసేవకులు పాల్గొన్నారు.

నగరంలో రక్తదాన శిబిరం



నిజామాబాద్‌నాగారం/నిజామాబాద్ సిటీ: నగరంలోని గాజుల్‌పేట్ గురుద్వార్‌లో సోమవారం వీర్ బాల్ దివస్ సందర్భంగా గురుద్వార్ సాహెబ్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. అఖిల్ సేవ జాతీయ కార్యదర్శి చరణ్ జిత్‌సింగ్, ముఖ్యఅతిథి దర్శన్‌సింగ్ ఆధ్వర్యంలో అమరవీరుల త్యాగానికి గుర్తింపుగా 40 మంది యువకులు రక్తదానం చేశారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా రెడ్‌క్రాస్ చైర్మన్ బుస్సా ఆంజనేయులు ప్రారంభించి, మాట్లాడారు. బలిదానాల వారోత్సవాల సందర్భంగా రక్తాన్ని చిందించకుండా రక్తాన్ని దానం చేయాలని పిలుపునిచ్చారు. రెడ్ క్రాస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు తోట రాజశేఖర్, జిల్లా కోశాధికారి కరిపే రవీందర్, డాక్టర్ ఆశిష్ తదితరులు పాల్గొన్నారు.

జాతీయస్థాయి పోటీలకు తరలిన క్రీడాకారులు



నిజామాబాద్‌నాగారం: మహారాష్ట్రలోని ఔరంగాబాద్‌లో ఈ నెల 25 నుంచి 26 వరకు నిర్వహిస్తున్న జాతీయ సాఫ్ట్‌బాల్ ఫెడరేషన్ పోటీలకు ఉమ్మడి నిజామాబాద్ జిల్లా క్రీడాకారులు తరలివెళ్లారు. ఉమ్మడి జిల్లాకు చెందిన ఎల్ రాణి,), వైశాలి (సాంఘిక సంక్షేమ జూనియర్ కళాశాల సుద్దపల్లి) సౌమ్యరాణి (సాంఘిక సంక్షేమ జూనియర్ కళాశాల, తాడ్వాయి), మౌనిక (సాంఘిక ట్రైబల్ డిగ్రీ కళాశాల, నాగారం) రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రతిభ చూపి, జాతీయ స్థాయికి ఎంపికై, పోటీలో పాల్గొంటున్నారు. రాష్ట్ర జట్లకు కోచ్ మేనేజర్లుగా గంగాధర్, మౌనిక ఉన్నారు. క్రీడాకారులను సాంఘిక సంక్షేమ విద్యా సంస్థల స్పోర్ట్స్ కోఆర్డినేటర్ నీరజరెడ్డి, ఆయా పాఠశాలల అధ్యాపకులు గోదావరి, విద్యాసాగర్ రెడ్డి, మల్లేష్‌గౌడ్, సాఫ్ట్ బాల్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు జైపాల్ రెడ్డి, సంయుక్త కార్యదర్శి మర్కంటి సుజాత, చిప్ప నవీన్, నల్లూరి లత, సొప్పరి వినోద్ అభినందించారు.